క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉండి: స్థానిక 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆర్‌డీఎస్ఎస్ పనుల్లో చేపడుతున్న వెలివర్రు ఫీడర్‌కు కొత్త బ్రేకర్ ఏర్పాటు కోసం బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. వెలివర్రు, ఉణుదుర్రు గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు, ఆక్వా చెరువుల యజమానులు గమనించాలని కోరారు.

అక్షరాంధ్రపై అవగాహన

ఉండి: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు నిర్వహించే అక్షరాంధ్ర కార్యక్రమంపై ప్రతిఒక్కరూ అవగాహనతో ఉండాలని జిల్లా నోడల్ అధికారి కేవీవీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో ఉల్లాస్ అక్షరాంధ్ర అక్షరాస్యతా కార్యక్రమంపై డ్వామా ఇచాఛార్జ్ ఏపీఓ ఓమేగారాజు ఆధ్వర్యంలో వలంటీర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేత్ర దానంపై అవగాహన అవసరం

భీమవరం అర్బన్: నేత్రదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన అవసరమని గొల్లవానితిప్ప పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ అరుణరాణి అన్నారు. మండలంలోని గొల్లవానితిప్ప గ్రామంలో జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమాల్లో భాగంగా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం అంధత్వ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నేత్ర వైద్యుడు బి.రామకృష్ణ, ఎంపీఏఈవో అప్పారావు, సీహెచ్‌ఓ సావిత్రి, పీహెచ్ఎన్ కరుణమ్మ, ఎమ్. విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓలకు సత్కారం

కాళ్ల: బదిలీపై వెళ్లిన వారి సేవలు గుర్తించి ఘన సన్మానం చేయడం అభినందనీయమని ఎంఈఓ-1 డి.శ్రీనివాసరావు అన్నారు. కోపల్లె ఉన్నత పాఠశాలలో కాళ్ల మండలంలో నాలుగేళ్లు ఎంఈఓగా పనిచేసిన ఎ.రవీంద్ర, తక్కువ కాలం ఎంఈఓ-2 గా పనిచేసిన వి.సీతారామయ్యలను మంగళవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జి.కనకరాజు, హెచ్ఎంలు నిర్మలాదేవి, మోహన్ రావు, గౌరీ శంకర్, మోజెస్, యూనియన్ నాయకులు సాయి వర్మ, కుమార్ బాబ్జి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ఉండి: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కార్యవర్గం మంగళవారం ప్రమాణస్వీకారం చేసింది. ఏఎంసీ వద్ద ఎమ్మెల్యే, ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు నూతన కార్యవర్గ చైర్మన్ కలిదిండి శ్రీనివాసరాజు, వైస్ చైర్మన్ యడవల్లి వెంకటేశ్వరరావు కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు.

టీబీ ముక్త్ భారత్‌పై అవగాహన

పాలకోడేరు: టీబీ ముక్త్ భారత్‌పై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అనేది మందుల ద్వారా పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, అందువల్ల ఈ వ్యాధిగ్రస్తులను వారి కుటుంబ సభ్యులు గాని ఇతరులు గాని దూరంగా ఉంచకుండా వార్త సంబంధాలు కొనసాగించి వారిలో మనోధైర్యం కలిగించాలన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భీమవరం: మునిసిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం భీమవరంలో కె నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మునిసిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని గత ప్రభుత్వంలో పోరాడిన సాధించుకున్న సమ్మె ఒప్పందాలు నేటికీ అమలు చేయలేదన్నారు. ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీల వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్నట్లు ఉమామహేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ధనాల వెంకట్రావు, కర్రి నాగేశ్వరరావు, పీవీప్రతాప్, వి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

కూటమి కుమ్ములాట

ఆకివీడు: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా మంగళవారం ఆకివీడులో జనసేనకు చెందిన రెండు వర్గాలతో పాటు టీడీపీ నాయకుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ చెలరేగింది. గత కొన్నాళ్లుగా పట్టణంలోని జనసేన పార్టీలో రెండు వర్గాల మధ్య విభేదాలు సాగుతున్నాయి. అయితే పార్టీ అధినేత పుట్టిన రోజు సందర్భంగా ఓ వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా మరో వర్గంలోని నాయకులు ప్రవర్తించారు. అలాగే ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు కూడా హాజరుకావడంతో ఇంకో వర్గానికి చెందిన నాయకులు జనసేన పార్టీ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. అయితే రాత్రి 10 గంటల సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి రోడ్డు పై బైఠాయించిన వారిని పంపించేశారు. అయితే అరుపులు, కేకలతో ఆ ప్రాంతంలోని ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు.

వైఎస్‌కు పేదల హృదయాల్లో సుస్థిర స్థానం

భీమవరం: దేశం గర్వించే విధంగా పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం వల్లనే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయి 16 ఏళ్లు గడిచినా నేటికీ పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు అన్నారు. మంగళవారం రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా భీమవరం పట్టణంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా పట్టణం పరిధిలోని గునుపూడిలో వైఎస్సార్ విగ్రహానికి నియోజకవర్గ సమన్వయకర్త చినమిల్లి వెంకటరాయుడుతో కలసి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస సెంటర్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కోడే విజయలక్ష్మి, పట్టణ మాజీ అధ్యక్షుడు కోడే యుగంధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించి పేదలకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా మోషేనురాజు మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన పేదలు సైతం కార్పొరేట్ వైద్యం పొందాలనే సంకల్పంతో ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించి ఎంతోమందికి ప్రాణదానం చేసిన మహనీయుడన్నారు. తండ్రిబాటలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. కూటమి పాలనలతో అన్నివర్గాల ప్రజలు విసుగుచెందినందున తిరిగి జగన్ పాలన తథ్యమన్నారు. ఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ ఎం శేషుకుమారి, జిల్లా అధికార ప్రతినిధి కామన నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదల ఉన్నతికి నిరంతరం కృషిచేసిన రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో గూడుకట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏఎస్ రాజు, చిగురుపాటి సందీప్, గాదిరాజు రామరాజు, జల్లా కొండయ్య, ఇంటి సత్యనారాయణ, పేరిచర్ల సత్యనారాయణరాజు, పాలవెల్లి మంగ,, షేక్ రబ్బాని, బోకూరి విజయరాజు, నందమూరి ఆంజనేయులు, బలే యేసురాజు, గొల్లమందల స్టాన్లీ, బడుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాససెంటర్‌లో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



కొత్తపూసలమర్రులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



నరసయ్యఅగ్రహారంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి

వీరవాసరం: వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర వైఎస్సార్ సీపీ శెట్టిబలిజ విభాగం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని నౌడూరు జంక్షన్‌లో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రాజకీయ నాయకుడు ఎవరైనా ఉండి ఉంటే ఆయన ఒక్క వైఎస్సార్ అని తెలిపారు. ముందుగా నౌడూరు జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం నౌడూరు జంక్షన్‌లో ఉన్న మూడు ఆసుపత్రులలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చవాకుల సత్యనారాయణ మూర్తి, మానుకొండ ప్రదీప్ కుమార్, నాగరాజు గోపాలకృష్ణంరాజు ,ఎరక రాజు ఉమా శంకర్ రాజు, గుబ్బల శ్రీనివాసరావు,వీరవల్లి రాధాకృష్ణ, కడలి శ్రీరాములు, వీరవల్లి ప్రవీణ్, బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి, నరసింహ మూర్తి, వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రాయకుదురులోని గ్రామ సచివాలయం వద్ద ,చిన్నపేట, కవురువారి వీధి, జగన్నాథరావుపేటలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహానేత వైఎస్సార్

భీమవరం: పేదల సంక్షేమం, అభివృద్ధి అంటే గుర్తుకువచ్చేది వైఎస్సార్ అని వైఎస్సార్ సీపీ భీమవరం నియోజకవర్గ సమన్వయకర్త చినమిల్లి వెంకటరాయుడు అన్నారు. మంగళవారం రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని 5వ వార్డు నరసయ్యఅగ్రహారంలో వైఎస్సార్ సీపీ మునిసిపల్ వింగ్ అధ్యక్షుడు పేరిచర్ల సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా వైఎస్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు మేడిది జాన్సన్, కామన నాగేశ్వరరావు పార్టీ నాయకులు గాదిరాజు రామరాజు, చిగురుపాటి సందీప్, మెంటే బలరామ్, గంటా సుందరకుమార్, ఇంటి సత్యనారాయణ, రుద్రాక్షల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైఎస్సార్



చినఅమిరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: అర్హులైన పేదలందరికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్మరణీయుడుగా వైఎస్సార్ నిలిచారని పార్టీ మండల అధ్యక్షుడు జల్లా కొండయ్య అన్నారు. భీమవరం మండలంలోని కొత్తపూసలమర్రు గ్రామంలో మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జల్లా కొండయ్య మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ, 108, ఇంటింటికి తెల్లరేషన్ కార్డులు, విద్యార్థుల కోసం ఫీజురీయింబర్స్‌మెంట్, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను పేదల కోసం రూపొందించి అమలు చేసిన ఘనత రాజన్నకే చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు తిరుమాని తులసీరావు, కొల్లాటి సోమరాజు, ప్రసాద్, కృష్ణ, రవి, వెంకన్న, గంగరాజు తదితరులు పాల్గొన్నారు. చినిఅమిరంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి సందీప్ అధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బొడ్డు పల్లి రాజు, పాము యోహాన్, మద్దా జాకోబ్, యళ్ల సుధీర్, బొంతు మూర్తి, అనిల్, సన్నీ, కిషోర్, శ్రీను, చందు, కోటి, శ్రీకాంత్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ప్రదాతకు ఘన నివాళి

కాళ్ల: ఆరోగ్య ప్రదాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పెదఅమిరం గ్రామంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ పీవీఎల్ నరసింహరాజు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అందించిన ఏకైక మహానేత వైఎస్సార్ ఒక్కరేనని కొనియాడారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేగేశ్న జయరామ కష్ణంరాజు, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, కొలుకులూరి ధర్మరాజు, కటారి లక్ష్మీపతి రాజు, చిన్నాపరపు రాంబాబు, వీరమల్లు బోస్, బిరుదు గద్ద గంగాధర్, గుర్రం బెన్హర్, బిరుదు గద్ద రమేష్, కరుణాకర్, ప్రసన్న, సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే కాళ్ల, దొడ్డనపూడి, బొండాడ తదితర గ్రామల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

ఉండిలో..

ఉండి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిరుపేదలను ఆదుకునేందుకు జన్మించిన కారణజన్ముడని వైఎస్సార్‌సీపీ మేధావుల విభాగం నియోజకవర్గ కన్వీనర్, యండగండి గ్రామ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి అన్నారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని ఆయన విగ్రహం వద్ద పార్టీ నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మానుకొండ సురేష్, ఎలకపాటి కిషన్‌సింగ్, రాజు, రాంకుమార్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: ఎప్పటికీ.. ఎన్నటికీ మరువలేని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. దివంగత నేత వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు సంధ్యాల సీతారామయ్య, పట్టణ అధ్యక్షులు అంబటి రమేష్, వైస్ చైర్మన్ పుప్పాల పండుల ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ వంగా జ్యోత్స్న, కౌన్సిలర్లు మోటుపల్లి కుమారి, గేదల అప్పారావు, ఎండీ.అలీ, గుండా సుందర రామనాయుడు,ఎండీ. జహంగీర్, ఎస్కే. ఆరీఫ్, మోరా జ్యోతిరెడ్డి, ఎస్కే.రసూల్ బీబీ, ఎండీ.జక్కీ,గుండుగొలను సావిత్రి, షఠం అరుణ కుమారి, గాలి సామ్రాజ్యం, నందమూరి ప్రకాశం, ఎస్కే.హుస్సేన్, వీజే.కోటేశ్వరరావు బాబు, మెంటే లక్ష్మణరావు, దిలీప్,కుంకుట్ల దానయ్య, కఠారి కేశవరావు, పాశం నర్సింహం, కురెళ్ల పాలు, వానపల్లి భాస్కరరావు పాల్గొన్నారు. అలాగే చెరుకుమిల్లి గ్రామంలో సర్పంచ్ నందమూరి ప్రకాశం ఆధ్వర్యంలోనూ, సిద్ధాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు భూపతిరాజు బుజ్జిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఆకివీడు: వైఎస్సార్ సెంటర్ వద్ద పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పీవీఎల్ నర్సింహరాజు



కాళ్ల: దుప్పట్లు పంపిణీ చేస్తున్న పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరులో..

పాలకోడేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి లోకాన్ని విడిచి వెళ్లిపోయినా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని నాయకులు అంగరాజు సత్తిబాబు, కొండేటి లాజరు కొనియాడారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కుముదవల్లిలో అంగరాజు సత్యనారాయణరాజు (సత్తిబాబు) నాయకులు కొండేటి లాజరు, గరగపర్రులో చింతలపాటి బలరామరాజు, సూర్యనారాయణ రాజు, గుంటపల్లి వెంకన్న, గరగపర్ర అబ్బులు, కముజు పండు, వైస్ ప్రెసిడెంట్ తోకల సునీత సాల్మన్ రాజు, పాలా రాధాకృష్ణ, షేక్ పాపా సాహెబ్, కృష్ణంరాజు, కర్ర కిరణ్, దాసి సురేష్, గోడి బాబులు, ఎంద్రపల్లి ఏసుదాసు, గండి చిట్టిబాబు, కురుకుంటి పాలు, గోగులమండ యాకోబు, జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాళ్ల: దొడ్డనపూడిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



పాలకోడేరు: కుముదువల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ఉండి: యండగండిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఆధార్ సీడింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

భీమవరం(ప్రకాశంచౌక్): ఆధార్ సీడింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వాహనాల ఆధార్ సీడింగ్, తల్లికి వందనం, వర్క్ ఫ్రం హోం, ఈకేవైసీ తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తల్లికి వందనం ఖాతాలో నగదు జమకు ఉన్న ఆటంకాలను పరిష్కరించాలన్నారు. వర్కు ఫ్రొం హోమ్ లో భాగంగా సాంకేతిక విద్యను అభ్యసించిన నిరుద్యోగ యువతను గుర్తించి డేటాను కౌశలం డాష్ బోర్డులో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో ప్రగతి సాధనలో వెనుకబడిన తహసీల్దార్లు, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేసి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

బస్సు క్లీనర్‌పై దాడి

ఉండి: రహదారికి అడ్డంగా ఉన్న కారును తొలగించాలని కోరిన ప్రైవేటు బస్సు క్లీనర్‌పై కొందరు వ్యక్తులు దాడికి దిగారు. వివరాల ప్రకారం భీమవరం నుంచి బెంగళూరు వెళుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు సోమవారం రాత్రి ఉండి మండలం కలిసిపూడి వద్దకు రాగా అప్పటికే జాతీయ రహదారిపై ఓ కారు అడ్డంగా నిలిపి ఉంచడంతో బస్సు క్లీనర్ కె.భాస్కరరావు కారును పక్కకు తొలగించాలని కోరాడు. అయితే కారులోని వ్యక్తులు దాసి విజయ్‌తో పాటు మరి నలుగురు వ్యక్తులు క్లీనర్‌ను కొట్టి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్, రూ.వెయ్యి నగదు అపహరించి అక్కడి నుంచి పారిపోయారు. దీంతో క్లీనర్ పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళా చట్టాలపై అవగాహన

కాళ్ల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మిషన్ శక్తి స్కీం లో భాగంగా మహిళా చట్టాలపై ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. ।సంకల్ప్≡ స్కీమ్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ ధనలక్ష్మి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే ఐదు రకాల సేవలను ఆశాలకు అంగన్‌వాడీలకు వివరించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ దేవసుధ, డీపీహెచ్ఎన్‌ఓ వెంకటరత్నం, ఐసీడీఎస్ సీడీపీఓ వాణి విజయరత్నం తదితరులు పాల్గొన్నారు.

హామీలపై ప్రభుత్వాన్ని నిలదీయండి

వీరవాసరం: హామీలు అమలు చేయకపోవడంపై కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని భీమవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్చార్జి చినిమిల్లి వెంకట్రాయుడు తెలిపారు. వీరవాసరం మండలంలోని నవుడూరు, అండలూరు, బలుసుగొయ్యిపాలెం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇష్టానుసారంగా ఎన్నో అబద్ధపు హామీలు, బూటకపు మాటలు చెప్పి అధికారంలోకి కూటమి ప్రభుత్వం రావడం జరిగిందన్నారు. అధికారం చేపట్టి ఏడాదిన్నర అయినా ప్రజలకు ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో నెరవేర్చలేదన్నారు. గూడూరి ఉమాబాల మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన పార్టీ ఒక వైఎస్సార్ సీపీ మాత్రమే అని అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు ఏ చిన్నపాటి సమస్య వచ్చిన అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. నూతనంగా ఎంపికైన అండలూరు, బలుసుగొయ్యిపాలెం కమిటీ సభ్యులను అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చవాకుల సత్యనారాయణ మూర్తి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి మానుకొండ ప్రదీప్ కుమార్, బొల్లెంపల్లి శ్రీనివాస చౌదరి, పిల్లి నరసింహ మూర్తి, చింతపల్లి కొండా, ఇళ్ల శ్రీనివాస్, వీరవల్లి పవన్ కుమార్, మల్లుల శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీనివాసరావు , మేకా శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీలో మాట్లాడుతున్న చినమిల్లి వెంకట్రాయుడు

విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

భీమవరం: విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని భీమవరం బీసీ హాస్టల్‌వార్డెన్ చిటికెల మోహనరావు అన్నారు.స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ బాలలకు తలంట్లు, క్షవరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వీరవాసరం: మండలంలోని బలుసు గొయ్యిలపాలేఇకి చెందిన పిల్లి దుర్గారావుకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చేతికి తీవ్ర గాయమైంది. మంగళవారం ఆయనను నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ చినిమిల్లి వెంకటరాయుడు, నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ గూడూరు ఉమాబాల పరామర్శించారు. కుటుంబ అవసరాలకు నగదు అందించారు. సర్పంచ్ ఇళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.